పెద్దకథ

# వీరులూ - వారసులూ

శ్రీ మునిపల్లె రాజు

కోటిలింగం కావిడిపెట్టె మీదున్న ఏకులబుట్టలుదించి, పైకండువాతో పెట్టెమీద పరచుకొన్న దుమ్ము దులిపి, లోపలినుండి మడతలైనా మాయని పెద్దాపురం పట్టుత్తరీయం తీశాడు. ఆ జరీఅంచుల పట్టుత్తరీయం యిప్పటిది గాదు. పెళ్ళినాటిది. పెళ్ళిమాత్రం యిప్పటిమాటా? పదహారేళ్ళయింది.

ఎప్పుడో వేసిన కలరావుండల వాసన గుమ్మనకొట్టె కోటిలింగం మళ్ళీ పెట్టె మూత వేశాడు. అందులో యీ పట్టుత్తరీయం ఒక్కటే విలువైనవస్తువు.

తాయారమ్మవచ్చి "ఎక్కడికి?" అని ప్రశ్నించింది.

కోటిలింగం భార్యముఖం చూడకుండా నే—"అదుగో, ఆమాటే అడగొద్దన్నా నిన్ను. అడక్కపోతే నేను చెప్పనూ? అదుగో నే హంసపాదు బెడతావు. తాలూకా పోతున్నాం—మన పేటవాళ్ళమంతా కలిసి. తాసీల్దారుదగ్గిరికి. సరేనా?" అని పుల్లవిరుపు సమాధానం యిచ్చాడు. అతని కళ్ళు లోతుగావున్నాయి. అంత పొద్దునగూడా ముఖం చిరుచెమటలు పోసివున్నది.

"పిల్లది తుమ్మింది. కొంచెం తాళిపో. గంజి కాస్తున్నా. కాస్త తాగిపోతావా?"

కోటిలింగం మాట్లాడక కావిడిపెట్టె మీద కూచొన్నాడు. మరుక్షణంలోనే బయటనుండివచ్చిన నూలుసత్యం కేక విని తుర్రగున లేచిపోయాడు.

చేతిలో ఆవిర్లువస్తున్న గంజిగిన్నె పట్టుకొని గడపలోనే ఆగిపోయింది తాయారమ్మ.

ఊరింకా నిద్రలేవలేదు. పనుల్లేని కాలమని తాపీగా విశ్రాంతి తీసుకొంటున్నది. సూర్యోదయమై అరగంటకూడా దాటలేదు. మిగతావాండ్లను పిలుస్తూ నూలు సత్యం వినాయకుడి సందులోకి వెళ్ళి యింకా రాలేదు.

ఈ సూర్యోదయానికి అర్థమేమిటి? నిత్యమూ, ఎల్లెడలా, ఖండ ఖండాంతరాల్లో, నదీ నదాల్లో, లోయల్లో, తోపుల్లో, కొండల్లో వుదయించే యీ తూర్పు కిరణాలు యివ్వాళ యింత ఎఱ్ఱగా ఎందుకున్నాయి? ప్రతిచోటా, ప్రతి దినమూ, ప్రతిజీవీ అనుభవించే ఉదయమూ, అస్తమయమూ-ఊరికంతకూ ఒక సామాన్య సంఘటనే గదా? కాని తనకు? కోటిలింగానికి? ముగ్గురు బిడ్డల తండ్రి కోటిలింగానికి? మాష్టరు వీవర్ అవుతానని పెళ్లినాటినుండీ ఆశల రహస్యపు కలల మెత్తటి పూలసెజ్జలమీద నిద్రించిన - చేనేత పనివాడు కోటిలింగానికి? చేనేత సంఘం రాక ముందు "సాలెవాడు", మొదటి దశలో "పద్మశాలి" యిప్పుడు అందరు మోతుబరి రైతులవలెనే ఒక వ్యక్తియైన "కోటిలింగానికి" - యిది సామాన్య సంఘటనెట్లా అవుతుంది? పాడుబడి మూలనుండి దిక్కులేక, నోరులేక, నిశ్శబ్ద దేవతలాగా దుఃఖించే తన మగ్గం దృశ్యంగాదా యీ బాలసూర్యుడి లేతకిరణ పుంజాలు? వారం రోజులనుండీ బియ్యపు మెతుకెరగని తన భార్య కుంకుమబొట్టు ముఖంమీద అదృశ్యమై, దృశ్యమై, దోబూచులాడే దైన్యదేవత గాదా - యీ వుదయ తేజస్సు మేల్కొలుపు? తరతరాలనుండి నిలిచిన మగ్గపుయింట్లో పుట్టి, నిండు గుడ్డకు నోచుకొని తన ముగ్గురు బిడ్డలకు యీ భానుడి వుదయం కొత్తపగటి దుస్స్వప్నంవలె నిలుస్తుందని తనకు తెలియదా? తెలుసు, తెలుసు, కాలం మారింది, సూర్యుడు మారాడు, తను నేసిన ఖద్దరుపంచలు మారినవి; తన రంగురంగుల చీరెల జిగి నగిషీలు మారినవి; జరీలు, కడుపులో జ్వాలలు, మానవులూ, మనసులో ఆశలూ, కంపెలూ, కంటిమీది కునుకూ - అన్నీ మారినవి. కాని యీ వుదయం నిలిచేవుంది. యిక అస్తమయమూ రాబోతుంది. యుగయుగాల ఆకలి నెత్తురు గుర్తులివి. ఉదయమూ, అస్తమయమూ, మానవుల ఆకలికి కొలమానాలివి. నూలు సత్యం కేకలు వినబడుతున్నవే గాని యింకా తిరిగిరాలేదు.

మూడుసార్లు కాంగ్రెసులో జైలుజీవితం అనుభవించి వచ్చిన శ్రీరాములుగారు చెఱువుకట్ట దిగుతూ, కోటిలింగాన్ని చూసి దగ్గరికివచ్చాడు. శ్రీరాములుగారి ఆశీర్వచన బలంవల్లనే, యీ బక్క రాజకీయ బాధితుడి ప్రోద్బలంవల్లనే - చేనేత సంఘం మెమోరాండం తయారయింది. ముఠా రాజకీయ వేత్తల ప్రాపుకు, మోతు బరిరైతు మిల్లుదార్ల మాపుకూ కొరగాని శ్రీరాములుగారి నిత్య దరిద్రనారాయణ వాతావరణపు చావులేని ఆశనుండే-యీ చేనేతకార్మికుల ఆకలియాత్ర తాసీల్దారును చూడబోతున్నది.

"నమస్కారమండీ, పంతులుగారూ!"

"శుభస్య శీఘ్రం" అని శ్రీరాములు నవ్వాడు.

"సత్యంకోసం చూస్తున్నాను. వాళ్లందర్నీ పిలవబోయాడు."

"సత్యం ఎదురవుతుంది. సత్యం జయించి తీరుతుంది కోటిలింగం."

"పెద్దలు. తమరెప్పుడూ యిట్లాగే అంటారు. మీ ఆశీర్వచనం."

"ఇదుగో మరిచిపోయ్యేరు గనక, బ్లాకు మార్కెటు చేస్తున్న మాష్టరు వీవర్ల సంగతి గూడా చెప్పండి మళ్ళీ నిన్న పేపర్లో 40వ నెంబరుకు గూడా ధర పెరిగిందని చదివాను. నేనిచ్చిన లిష్టున్నదా పోయిందా?"

"ఎంతమాటన్నారు? పోవటమా?"

పోదుపోదు; ఆకలి వున్నంతవరకూ, ఆశలు మిగిలినంతవరకూ పోదు.

నలభై ఏళ్లకే ముగ్గుబుట్టయిన తలతో నడిచిపోతున్న యీ సన్నని దేశభక్తుడు అసత్యంలో సత్యాన్ని, హింసలో అహింసను చూడగలడు. అన్యాయంలోనుంచే న్యాయం ఉద్భవిస్తుందంటాడు.

సత్యం ఎదురుగాదా? ఈనాటికి తన ఆకలి సత్యం. ఈక్షణాన తన ఆశలు సత్యం. ఈ ఘడియన వుదయం సత్యం. ఏమో, ఎవరుచూశారు? ఆయనకు, ఏ అన్యాయం చేయని ఆయనకు, ఎన్నడూ అబద్ధమాడని ఆయనకు, ఆయనకు తెలీదా? తన క్షుద్బా

ధిలో నుండీ రామరాజ్యమే రాగూడదా? ఎందుకు రాగూడదు?

* * *

చెన్నకేశవస్వామి దేవాలయపు అరుగుల మీద అప్పటికప్పుడే సాంబయ్య హోటల్లో తిని త్రాగి, త్రేన్చివచ్చిన పెద్దమనుషులు చేరారు. గుడి మంటపం వెనక పాతగదుల్లో వుంటున్న రామానుజయ్యగూడా తంబుర మీద పాటలుబాడి ముగించి కాషాయ లుంగీ చుట్టుకొని బయటకు వచ్చాడు. రామానుజయ్య కోటిలింగం గురువు.

"వెళ్ళొస్తాం తాతా" అని ముందుకొచ్చి నిలబడ్డాడు కోటిలింగం.

సగంబోసి నోరువిప్పి కన్నడపు తెలుగులో "వేనూ భద్రాద్రి బోతున్నాగదా?" అన్నాడు రామానుజయ్య.

"మేము రేపేవస్తాం. నువ్వెళ్ళేది వచ్చేవారమేగా."

"కాదులే. నడిచివెళ్తామని అనుకొన్నా. నువ్వంటే రేపే బయలుదేరుదును. నువ్వొచ్చిందాకా వుంటానులే."

"మరి వెళ్ళిరమ్మంటావా?"

"సద్గురు కటాక్షం."

అందరికన్నా వెనకనడిచాడు గుంపులో కోటిలింగం. సత్యం అడిగాడు—"పెళ్ళికొడుకు దిరుసు బనాయించినావే?" అని నవ్వుతూ. ఆ మాట నిజమే. కోటలింగం యీ పట్టుత్తరీయం పట్టుమని పదిసార్లు గూడా వేసుకోలేదు తన పెళ్ళికి, తర్వాత సత్యం పెళ్ళికి, మళ్ళీ చేనేత సంఘం మొదటిమీటింగునాడు, తిరిగి యిప్పుడు. ఈ కండువా చూస్తే కోటలింగానికి ఆకలి పోతుంది; ఆశలు పుట్టుకొస్తయ్. సూపరు ఫైన్ భుజంమీద వుండవలసిన వుత్తరీయం, చేనేత కార్మికుడి చిరిగిన బనీను వీపు కప్పుతున్నది. ఆకలినుండి ఆశకు.



తాలూకా పోతున్నాం - మన పేట వాళ్లమంతా కలిసి తాసీల్దారు దగ్గరికి-సరేనా.

## 2

తాలూకా యాత్రకు కొండంత ఆశతో వెళ్ళారు అంతా. ముఖ్యంగా కోటిలింగం. ఆకలియాత్ర నడక మీదనే సాగింది. దాదాపు నలభైమైళ్ళు. దారిలో కోటిలింగం ఎవరితోనూ మాట్లాడలేదు. అందరూ చద్దిమూటలు తెచ్చుకొని, మధ్యలో ఏ బావిదగ్గరో, పుట్టచెట్టుకిందనో తినేశారు. కొందరు జెండాలు పట్టుకొన్నారు. సత్యం వంటి కుర్రవాళ్లు పాటలుపాడారు. ఆకలి వుండదనీ, ఆహారం తర్వాత శుద్ధముఖ్యమనీ, గుడ్డ నేసేవాడికి తిండి పెట్టమనీ, మంచిరోజులొస్తాయనీ, యుగాలు మారుపలుకుతాయని యీ మానవుల పాటలు. కోటిలింగం శ్రద్ధగా విన్నాడుగాని వాళ్ళతో గొంతు కలపలేదు. మూగనోము పట్టిన గృహస్థువలె నడిచాడు. దాహమైనచోట నీళ్లుతాగాడు. అతని హృదయంలో రామానుజయ్య మెదిలాడు. అతని మనస్సులో శ్రీరాములు కదిలాడు. అతని తలపుల్లో తాయారమ్మ తారట్లాడింది. పొద్దున్నే ఎందుకుతిట్టాడు. పిచ్చి తాయారు? ఏమన్నదని?

పరిణతిచెందిన ఆశ ఆకారంధరించినట్లున్నాడు కోటిలింగం. ఎవరితోనో మాట్లాడి యీ దివ్యస్వరూపాన్ని చెడగొట్టడమా? ఒక్క మాటతో, వృధా నవ్వుతో, ఒక్క నాలిక కదలికతో, రామానుజయ్య సద్గురు కటాక్షం, శ్రీరాములుగారి సత్యస్వరూప సాక్షాత్కారం, తన ఊహల రామరాజ్యం మాయమై, తిరిగి కనబడక, ఈఅనంతయాత్ర వలెనే తిప్పలు పెట్టి, వెతల్లో చీకటిలో, ఆకలిలో ముంచి పోతేనో? ఈ మౌనం యీ తపస్సు, యీ ధ్యానమహిమ వీళ్ళకు తెలియదు. తను వీరిలో చేరలేడు. వాళ్ళ ఆకలిని తను పంచుకోగలడు; కాని తన వేదాంతాన్ని వీళ్లో?

తాలూకా వస్తుంది; గుంపు యిసిక; దానితో తహశీలుదారు; తను మెమోరాండం; కోర్కెలు; హక్కులు; విన్నపాలు. మళ్ళీ తన నూలుకట్ల పాతధరలకు దొరుకు

తుంది. బజారులో తన చీరెలధరలు తిరిగి నిలుస్తవి. తిరిగి బియ్యం కొనవచ్చు. మళ్ళీ బ్లాకుమార్కెటీర్ల యింటిచుట్టూ తిరిగి కాళ్ళు పట్టుకోనకుండానే తనకు మాష్టర్ వీవరు పద్దులిస్తాడు. తన మగ్గం తాకట్టుపోతుంది. తన మగ్గం మారుపలికి మాట్లాడి, పాటబాడి, పిల్లల పొట్టనింపుతుంది. పడుగులు చేసేందుకు, పేకలు పోసేందుకు - తను మాణిక్యాన్ని, చెంగమ్మను మళ్ళీపిలిచి పనిచూపిస్తాడు. దేవుడు మేలుచేస్తే, వచ్చేయేడు తను గూడా భద్రాద్రియాత్ర చెయ్యబోతాడు రామానుజయ్యతోపాటు. పెద్దవాడికి వడుగు పోగు వేసి, కందికట్ల శ్రీరాములు పంతులుగారికి, (ఆ బీదబ్రాహ్మడ్ని పిలిచి) తాంబూలం యిప్పించి, పిల్లవాడిచేత పందలచాపు గూడా పెట్టించాలి.

కళ్ళు తెరిచాడా - యీ స్వప్నం నశించవచ్చు. నోరు కదిపాడా - యీ స్వర్లోకం నుంచి భూలోకానికి పతనమైపోవచ్చు. తను చూడడు. తను మాటాడడు. తనది ఆకలి. తనది ఆశ. తనది స్వప్నం.


## అబలసుధ

స్త్రీ కుసుమ వ్యాధులు. అకాల -హష్టు, ఋతుబద్ధము, ఋతుశూల, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ, కాళ్లు లాగుట, మనస్తిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టిరియా మొ॥ హరించును.

సీసా రు. 3/- వి. పి. రు. 1/-

ఇండియన్ మెడిసన్ హౌస్

లక్ష్మీ టాకీసు రోడ్డు - విజయవాడ-2.

కేశముల సౌందర్యాభివృద్ధికి
## కాశ్మీర్-కుసుం
ఇష్టమైన సువాసనలో నానబెట్టుడు

సుగంధ చర్మరక్షణ మలామ్
## సాంటలక్స్
దురద, గజ్జలు, కాట్లు, మొటిమలకు

## ప్రేమలీలా
ప్రసిద్ధమైన మైసూర్ ఊదువత్తులు

## నంజన్‌గూడు-పండ్లపొడి
ఫ్యాక్టరీ వారి
నమ్మకమైన 60 ఆయుర్వేద ఔషధములు.

ఏజంట్లు: యునైటెడ్ కన్సరన్,
54, బందరువీధి: మదాసు-1


తాసీల్దారు రెండుగంటలైె బంగళానుండి బయటకురాలేదు. యాత్రికులందరూ జీడిమామిడి చెట్లకింద బైఠాయించారు. ఎండ మలమల మాడ్చుతున్నది. ఇసుకనేల కొలిమిలో ఇనుమువలె కాలిపోతున్నది. కాని తాసీల్దార్ రాలేదు.

యన్. జి. వోల సమ్మెలో తమకు జీతం ఎక్కువ కావాలని, తమ బిడ్డల చదువుకు రక్షణ కావాలని, తమకు వుచితవైద్య సౌకర్యాలు అమరాలని కోరిన యీ తాసీల్దారును - యీ ఆకలి యాత్ర ఎందుకు కదల్చలేదో! నాలుగు డబ్బులు కూడబెట్టుకొని గ్రామస్థుల సౌఖ్యాన్ని దగ్ధంచేసే ముఠావాది రైతు మోతుబరివలె, నాలుగు మిడిమిడి యింగ్లీషు ముక్కలు చదివి చేయవలసిన తన ప్రజాసేవను మరిచిపోయే యీ చిన్న అధికారి గూడా - యీ దేశంలో దైవాంశ సంభూతుడే. గ్రామోద్యోగులు, తనవలె, ఎక్కువ జీతం కావాలని కోరినప్పుడు, వాళ్ళందరూ కుట్రదారులని రిపోర్టుచేసిన అధికారే చివరకు సత్యం యింకా నలుగురు చదువుకొన్న వాళ్లు ముందుకువచ్చి ఇచ్చిన మెమోరాండాన్ని మాచాడు. నిశ్శబ్దంగా నుంచొని తన కడుపులోని పేగుల దీనారావాన్ని నిర్లక్ష్యంచేసి, తను మనిషిగాక మాకైనట్లు నిలబడి కోటిలింగం - యీ వర్తమాన దృశ్యాన్ని చూడలేదు. సత్యం ధైర్యంగా గబగబా తమ కోర్కెల్ని వల్లించాడు. ఫలాని ఫలాలివాళ్ళు నూలులో బ్లాకు మార్కెట్టు చేస్తున్నారని, వచ్చి విచారించమని అంతమంది ముందూ కోరాడు. దేశనాయకులు పేటకువచ్చిన బ్రిటిష్‌రోజుల్లో అంతమంది పోలీసుల ముందు తను వడికిన ఖద్దరు నూలుదండల్ని వాళ్ళ మెడల్లో గర్వంలో, ధైర్యంతో, సంతోషంతో వేసిన ఆ కోటిలింగమే తన మౌనవ్రతాన్ని తనే భంగపరచలేక నిస్సహాయుడై అక్కడ యీనాడు ఆ క్షణంలో గూడా నిలిచాడు. కొందరు నినాదాలు చేశారు. కొందరు తమ సంగతులు గూడా వినిపించటానికి ముందుకు దూకారు. కొందరు పోలీసుల వంక చూస్తూ నిల్చుండిపోయారు.

తాసీల్దారు అంతా విన్నాడు. "మీ కాయితం పైకి పంపుతా" నన్నాడు. గంజి కేంద్రం సంగతిగూడా రాస్తానన్నాడు. తన చేతిలో ఏమీలేదన్నాడు. "ఏమీ లేదా?" అన్న ప్రశ్న బరువై కోటిలింగం మనస్సులో పదిసార్లు మారుమ్రోగింది. కాని కోటిలింగం కదలలేదు. తాసీల్దారు పెదిమలవంకచూసి ప్రార్థనాభావంతో కళ్లు మూసుకొన్నాడు.

# 3

"తపస్సు ముగిసింది. ఇక దేవుని వరం కోసం వేచివున్నా న"న్నట్లయినది ఆకలి యాత్ర ముగింపు. బాపట్లనుంచి తిరిగి వస్తూనే కోటిలింగం రామానుజయ్య మఠం ముందు ఆగిపోయాడు. అతను ఆకలి సంగతే మరచిపోయాడు. సత్యం బలవంతంమీద నిన్న తిన్న యిడ్లెన్లు, కాఫీమాత్రమే రెండురోజుల ఆహారం.

రామానుజయ్య ఆముదపు ప్రమిదె వెలిగించి - "నా ప్రయాణం ఆగిపోయింది. వచ్చేవారమే వెళ్తాను. నడిచి కాదు. రైలు బండి" అన్నాడు కోటిలింగం వంకతిరిగి. రామానుజయ్య ఎప్పుడూ కోటిలింగం దారిద్ర్యస్థితిగురించి ప్రస్తావించడు, ప్రస్తావించలేదు.

వడదెబ్బకు, ఎర్రదుమ్ముకు, నిన్నటి నుండి వుపాసిస్తున్న మౌనముద్రకు జేగురుబడి వింతవెలుగుతో కప్పుకొన్న తన ముఖాన్ని, అక్కడి ముంతనీళ్ళతో కడుగుకొని, కోటిలింగం నడుముకు కట్టుకొన్న కొల్లాయిగుడ్డతో తుడుచుకుంటూ—

"అదేమిటి తాతా! నేను రాగానే వెళ్ళుతానంటివి?" అని మారామానుజయ్య కళ్లల్లోకి ఆశ్చర్యంగా చూశాడు.

తాత బుర్రమీద ముసుగు తొలగించుకొని, ఒక్కక్షణం మాట్లాడక శిష్యుడివంకనే కళ్ళునిలిపి అవులించినాడు. ఆ ఏకక్షణపు నిశ్శబ్దం ఆగి కాలాలనుండి, అనాది యుగాలనుండి, అనంతమై, అఖండమై, నిర్విరామమై సాగిన మహా మౌనముద్రగా, భయంకర వేదనతో, రహస్యగర్భితమై కోటిలింగానికి కనబడ్డది.

"తా...తా!" అన్న అతని పెదిమల వణకుకు ప్రమిదె కొండెక్కినది.

ఎవరిముందు తానుకూర్చున్నది? ఎవరీ తాత? కన్నడపుయాసతో తెలుగుమాట్లాడే యీ రామానుజయ్య ఎవరు? యోగివేమన అవతారమా? వీరబ్రహ్మంగారి కాలజ్ఞాన దివ్యదీపికా? కబీర్ దాసుడా? సిద్ధుడా? జీవసమాధిపొందిన మహాయోగిపుంగవుడా? ఎవరీ రహస్యవాది? ఏమిటీ ఆది అంతూలేని మౌనముద్ర? కోటిలింగం అప్రయత్నంగా చేతులుజోడించినాడు. అతని ఫాలభాగం పై ముచ్చెమటలు పోసినవి. ఆ చీకటిలోనే ఆరిపోయిన ప్రమిదెనుండి, కొరిడికట్టిన వత్తినుండి రహస్యవాసనవచ్చినది. మెల్లగా భయంతో ఆ అవ్యక్త తమస్సులో దానినే ఆఘ్రాణించి వేచివున్నాడు కోటిలింగం.

(53 వ పేజీ చూడుడు)

## ★ కాలక్షేపం ★

(5-వ పేజీ తరువాయి)

వులు పిల్లలను పంపించే వారుకారు. కిరస్తానీ మతంలో తమ పిల్లలు చేరిపోతారని భయపడేవారు. అటువంటి పరిస్థితిలో మిషనరీ తెల్లదొరలు తమ బడికి వచ్చిన పిల్లలకు జీతంలేకుండా చదువు చెప్పుతామని ఆశ పెట్టేవారు. పిల్లలకు తామే పుస్తకములు కొనిపెడ్తామని కట్టుకొనుటకు బట్టలుకూడా యిస్తామని వాగ్దానంచేసి, ఆకర్షించి ఆ విధంగా విద్యాదానం చేసేవారు. తమవద్ద చదువుకొన్నవారికి పెద్ద ఉద్యోగాలు యిప్పించేవారు. అంతేకాదు. కిరస్తానీమతం పుచ్చుకొన్నట్లయితే, ఇంకా పెద్ద ఉద్యోగాలు యిప్పించి, "అయ్! అప్పచ్చి! అన్నట్లుగా ఉచ్చపదవులలో హెచ్చు జీతాలిప్పించేవారు. ఈ విధంగా జనాన్ని యింగ్లీషు చదువులోనికి ఆకర్షించడమే కాదు. హిందూమత మమతి కూడా పోయేటట్లు చేసేవారు. స్వమత విముఖులనుగా చేసి, స్వజాతీయాభిమానహీనులనుగా చేసి, ఇంగ్లీషువారంటే అభిమానం కలిగేటట్లు చేసేవారు. హిందువులకు యీ విధంగా వారు పెంపుడు తండ్రులైనారు. జనక తండ్రిమీద అనురాగం లేకుండా చేసి, దత్తత తండ్రిమీదనే అనురాగం, గౌరవం వృద్ధి అయ్యేటట్లుగా చేయడం క్రయిస్తవ పాదిరీలు సాగించిన దత్తత హోమం - ఈ హోమంలో మన ఆత్మసంస్కారం ఆహుతి అయింది. మన వాళ్లు ఆంగ్లమానస పుత్రులైనారు. "హిందూ మతంలో గ్రహించదగిన మంచి ఏమీ లేదు. అది మూఢనమ్మకాలతో నిండిన పిఛవాళ్ల మతం. ఏకాదశీ ఉపవాసం నాడు ఏమేమి తినరాదో, ద్వాదశి పారణం నాడు ఏమేమి తినవలెనో నిర్ణయించడం తప్ప, ఈ వంటయింటి శాకపాక నియమాలు తప్ప, యీ మతంవల్ల మనకు కలిగే కర్మ పరిపాకం యింకేమీ లే"దని, గడచిన ఎన్నికల ప్రచార కాలంలో పండిత జవహరి లాలు నెహ్రూవంటి ఆంగ్ల విద్యాధికుడు ఒక ఉపన్యాసంలో అన్నాడంటే అందులో ఆశ్చర్యమేమీ లేదు. ఆయన పెరిగింది ఇంగ్లండులో. ఆయన చదివింది ఇంగ్లండులోని గురువులవద్ద. ఆయన ఆంగ్ల దొరల ఆబాల్య శిష్యుడు. ప్రపంచంలో సూర్యుడు మొట్ట మొదట పడమట ఉదయించి తర్వాత తూర్పుకు వస్తాడనే చదువు అది. జ్ఞానభానుడుఅక్కడనుంచి ఇక్కడకు రావలసినదే యను స్థిరసిద్ధాంతముతో పడమటికి తిరిగి నమాజు చేయవలెనను నమ్మకము మనకు రక్తగతం చేయడంకోసం ఆంగ్ల ప్రభుత్వం అమోఘంగా కృషిచేసింది— ఆ విధంగా మనలను ఆంగ్లగురువులకు దాసోహం అనేటట్లు చేసింది.

ప్రజలబుద్ధిని వశీకరణం చేసికొనడం అనేది చాలా గొప్పవిద్య. అటువంటి ప్రజా హృదయ వశీకరణ తంత్రంవల్లనే ఎన్ని రాజ్యాల ప్రజలనైనా తమకు గులాములుగా చేసికోవచ్చుననే ప్రయత్నం పాశ్చాత్య ప్రభువుల సామ్రాజ్య విస్తరణ సూత్ర రత్నం.

కాని, కాలంమారింది. కాలం కళ్లు తెరిచింది. ప్రజలకు ఉపదేశాలుచేసి అరచేతిలో వైకుంఠంచూపించినంత మాత్రం చేత "అడియేన్! దాసోహం" అనడంలేదు. తియ్యనిమాటలు చెప్పినా, తీర్థంయిచ్చినా, గురుభావం కలగడం లేదు. అందువల్ల అమెరికావంటి దేశం అడిగినవారికి లేదనకుండా అప్పు యిస్తోంది. "ఇదిగో హిరణ్యం" అంటున్నది పరిషియా ప్రభుత్వానికి. "త్వమేవ శరణ్యం" అని తన పాదతీర్థం కూడా నెత్తిమీద జల్లుకోమంటుంది. పాకిస్తానులో కూడా అమెరికావారు శిష్యసంచారం చేస్తున్నారు. ధనకాంక్షతో వారికి పాదపూజ చేసేవారు వారికి కావాలి.

అయితే, అమెరికావారు ఇంతంత పైకం యీవిధంగా అప్పులిచ్చి వెదజల్లడంవల్ల వారి కేమిటి లాభం? ప్రపంచ రాజ్యాలన్నియు వారిచ్చిన అప్పులవల్ల వారికి భుక్తమై పోగలవనే ఆశ ఉంటుంది. అందువల్ల పృథివిని అప్పుచేత జయించడం అనేది అమెరికావారి ఆధునిక అతి నవీన ఆక్రమణ తంత్రం.

అమెరికావారి తంత్రం బాగా కొనసాగి, వారికోరికలు తీగెలుసాగి, పుష్పించి, ఫలించినట్లయితే, అఖిలప్రపంచం వారి అప్పుల మూలంగా చుట్టివేయబడినదై వారికి హస్తగతం కాగలదనే ధైర్యం వారికిఉంది. పృథివిని వశపరచుకొనేది అప్పు అని ఈ పృథివీపతుల నూతన సిద్ధాంతం. భూవలయము "అప్పు" (ఉదకం) చేతనే చుట్టూ ఆవరింపబడింది కనుక.

"తగజల రేఖచే వలయితంబగు
కొంచెపు మట్టిముద్ద"

యీ ప్రపంచం అనే సంగతి అమెరికా గ్రహించింది.

★

## వీరులూ, వారసులూ

(8-వ పేజీ తరువాయి)

గుత్తికొండబెళంలో యాత్రికుల కదృశ్యుడై కారెమపూడి నాటినుండి తపస్సాచరిస్తున్న బ్రహ్మనాయుడి కథ కోటిలింగానికి స్మృతికి వచ్చినది. తనా తపోధనుడి ముందేనా వున్నది? కోటిలింగం గడ్డిపోచవలె వణకిపోయినాడు.

చీకటిని చీల్చుకొని ఎట్టకేలకు శబ్దం వినవచ్చింది. గదంతా యీ శబ్దంతోనే వెలిగినట్లయినది.

"ఎందుకా భయం కోటిలింగాలు? నా అవసరం నీకింకా ఒక వారమే వున్నది. ఆ తరవాత నీవే నేను; నేనే నీవు. నీఅవసరమూ యీవారం దినాలే, ఆ తరవాత నేనులేను."

కోటిలింగం యీ అవ్యక్త పదాలను సమన్వయించుకో ప్రయత్నించలేదు. ఆ చీకటినుండి బయటపడితే చాలుననుకొన్నాడు. అతడు తిరిగి మాట్లాడనూలేదు. ప్రమిదె తిరిగి వెలిగింది. ఆకలిదాసుడు యింటివేపు దారితీశాడు. రామానుజయ్య తాత తాంబుర తిరిగి మోగినది.

తాయారమ్మ పొంతకుండలో వేణ్ణీళ్లు తోడింది. నీళ్ళు పోసుకొన్నాక గంజి గిన్నెలో వుప్పు కలిపి ముందుపెట్టింది.

"పిల్లల కందరికీ జ్వరం."

పాతపీట దిగి మగ్గం గదిలోకి దిగ్గన నడిచివెళ్ళాడు కోటిలింగం. మగ్గం గుంట మీది గట్టుపైన కింద నీళ్లు, పైన కిరసనాయిలుతో వెలుగుతున్న మసిబుడ్డి కాంతిలో తనబిడ్డలమీద చెయ్యివేసి చూచాడు.

"నువ్వు వాళ్ళకైనా చెప్పకుండా పోతివి. దిగులుపడ్డారు." అని తనుగూడా ఆగదిలోకే వచ్చింది తాయారమ్మ. ఆమె మాట వినిపించుకోకుండానే పిల్లల పక్కనే కోటిలింగంపడుకున్నాడు. నిద్రపోయాడో లేదో ఎవరికీ తెలియదు. (ఇంకా వుంది.)

## ★ పీటర్ పాన్ ★

(46 వ పేజీ తరువాయి)

లాగ, కాంతిబంతిలాగ వుంటుంది. ఆమె ముందు వుండి దోవ చూపిస్తుండగా పీటర్ పాన్, వెండీ, జాన్, మైకేల్ గాలికెరటాల గుర్రాలమీద స్వారిచేస్తూ, కిటికీలోంచి బయటికి వచ్చి, యెగురుతూ వెళ్ళిపోయారు. వాళ్లె నష్టగించేందు కెవరూ లేరు. తలిదండ్రులు బెంగపెట్టుకుంటారేమోననికూడా ఆలోచించకుండా పీటర్ పాన్ చెప్పిన దూరదూర స్వప్నద్వీపానికి ముగ్గురు పిల్లలూ ప్రయాణమయ్యారు.

(ఇంకావుంది)